



# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 31 ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## సుజాత నగర్ మండలంలో ఎంపీ రఘురాంరెడ్డి

# విస్తృత పర్యటన

- కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశాలు
- ఎంపీ సమక్షంలో 100 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక
- అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని అభయం



వనం నాగయ్య, కెరటం న్యూస్

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం సుజాతనగర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. సర్వారం, రాఘవపురం, సింగభూపాలెం, సుజాత నగర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. రాఘవపురం, మాల బంజర గ్రామాల నుంచి బీఆర్ఎస్, ఇతర పార్టీల 50 కుటుంబాల వారు, సింగభూపాలెం గ్రామం నుంచి 50 కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి.. ఎంపీ రఘురాం రెడ్డి మిగతా 2లో..

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమన్వయంతో చెపట్టాలి:కలెక్టర్

5



## ప్రజలపై భారం వేయకుండా

## ఆదాయం పెంపుపై దృష్టి సారించండి



- నూతన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించండి
- రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపుపై సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

4

## మాంగో డిబి సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌గా యస్.బి.ఐ.టి.కి గుర్తింపు

వనం నాగయ్య, కెరటం న్యూస్

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ మాంగో డిబి తమ కళాశాల యస్.బి.ఐ.టి.ను సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ గా గుర్తించిందని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియచేశారు. శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన సదస్సులో సంస్థ ప్రతినిధుల నుండి సంబందిత పత్రాలను అందుకున్నట్లు వారు తెలిపారు. ఎక్సెలెన్సీ కేంద్రంగా గుర్తింపు పొందటం ద్వారా తమ కళాశాల విద్యార్థులకు సంస్థచే మిగతా 2లో..



# సుజాత నగర్ మండలంలో ఎంపీ రఘురాంరెడ్డి విస్తృత పర్యటన

(మొదటిపేజీ తరువాయి..)

సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ శ్రేణులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అందరికీ అండగా ఉంటానని అభయం ఇచ్చారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఇటు సింగరేణి, కేంద్రియ పరిశ్రమలు ఉన్నదున ఎయిర్ పోర్టు నిర్మాణ ఆవశ్యకత ఎంతో ఉందని అన్నారు. ఇప్పటికే తాను దృష్టి పెట్టి ఆ ఫైల్ లో కదలిక తెచ్చినట్లు తెలిపారు. రైల్వే కు సంబంధించిన కీలక అంశాలను కూడా సంబంధిత శాఖ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. తన నిధులను ప్రణాళిక ప్రకారం కేటాయిస్తా అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం ఉన్నా.. తాను తప్పక హాజరు అవుతానని తెలిపారు. నిరంతరం అందుబాటు లో ఉంటానని, శ్రేణులు నేరుగా వచ్చి కలవొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో.. మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగా సీతారాములు, ఆళ్ల మురళి, విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, నాయకు లు బాదావత్ రాము, చిమట నాగేశ్వరరావు, బాగం మోహన్ రావు, లొసెట్టి నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## మాంగో డిబి సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌గా యస్.బి.ఐ.టి.కి గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి..)

ఆధునిక కోర్సులను అందించటంతో పాటుగా ఉద్యోగ అవకాశాలకు ప్రముఖ కంపెనీలు విచ్చేసే అవకాసం ఉందని వారు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐ.సి.టి. అకాడమీ వారి సహకారంతో నిర్వహించిన మాంగో డిబి కోర్సులను తమ విద్యార్థులు మెరుగుగా ఉపయోగించుకోవటంతో పాటు అద్భుత ప్రతిభను కనబరచి నందుకు గాను తమ కళాశాలకు ఈ గుర్తింపు దక్కిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. డేటాబేస్ రూపురేఖలను మార్చిన మాంగో డిబి వంటి ప్రఖ్యాత సంస్థలతో అనుసంధానం కావడం తమ కళాశాల విద్యార్థులకు సదవకాశం అని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. రోజు రోజుకు పెరిగిపోతున్న డేటాను ఉపయోగించుకునే విధానాలపై శిక్షణ పొందటంతో ఉద్యోగ అవకాశాలలో రాణించవచ్చని వారు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మాంగో డిబి సంస్థ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ బసవాదర్శన్, జగన్నాధన్, ఐ.సి.టి. అకాడమీ సి.ఈ.ఒ. వి. శ్రీకాంత్, తెలంగాణా హెడ్ బి. గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ యస్.కె. గౌస్పపా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, డా? కె. స్ఫూర్తి, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మరో 7 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన వర్గం:మంత్రి తుమ్మల

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన మార్కెట్ కమిటీలకు కూడా కొత్త మార్కెట్ కమిటీలను నియమిస్తాం అని తెలుపుతు, అదేవిధంగా నూతనంగా ఎన్నికైనా పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియచేశారు.

శుక్రవారం 7 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను మరియు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు తెలిపారు.

వీటితో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 39 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమించడం జరిగిందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్, జగిత్యాల జిల్లాలోని వెలగటూరు, కామారెడ్డి జిల్లాలోనే గాంధరి, సదాశివనగర్, ఎల్లారెడ్డి, ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి, మద్దులపల్లి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు చైర్ పర్సన్ లను మరియు వైస్ చైర్ పర్సన్లతో పాటు నూతన పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనితారెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా గడుగు విజయ్ కుమార్, వెలగటూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా గుండటి గోపిక, వైస్ చైర్ పర్సన్ గా గొల్ల తిరుపతి, గాంధరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా బండారి పరమేశ్వర్, వైస్ చైర్ పర్సన్ గా ఆకుల లక్ష్మణ్, సదాశివనగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మాలోతు సంగ్య, వైస్ చైర్ పర్సన్ గా జక్కుల రాజారెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత, వైస్ చైర్ పర్సన్ గా జొన్నల రాజు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా వెన్నపూసల సీతరాములు, వైస్ చైర్ పర్సన్ గా కొండపర్తి సురేష్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా బైరు హరినాథ బాబు, వైస్ చైర్ పర్సన్ గా వనవాసం నరేందర్ రెడ్డిని నియమించడం జరిగింది.

## ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి: తుమ్మల



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** నగరాన్ని ప్రణాళికాబద్ధంగాఅభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలోని 18వ డివిజన్ లోని సీతారామ నగర్లో రూ. 135 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ వాటర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. నిర్మాణ పనులు నాణ్యత తో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సర్వేని తనికీ చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు, మధిర యస్. విజయ చంద్ర



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**మడుపల్లి గ్రామంలో రేషన్ కార్డు లేని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డీ ఎన్ కే శ్రీనివాసరావు నిర్వహించారు. మడుపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సర్వే లో మొత్తం 312 రైతు కుటుంబ సభ్యులకు గాను, 250 రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ చేయడం జరిగింది. షెడ్యూల్ ప్రకారం రేషన్ కార్డు లేని రైతులు ఆయా గ్రామాలలో ధ్రువీకరణ పత్రంతో పాటు, కుటుంబ సభ్యుల ఆధార్ జిరాక్సులు, లోన్ అకౌంట్ జిరాక్సులు, పట్టాదారు పాస్బుక్ నకలు వంటి వివరాలతో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల బృందాన్ని సంప్రదించాలని ఏడీఏ పేర్కొన్నారు.

శనివారం మల్లారం రైతు వేదిక నందు కుటుంబ సభ్యుల నిర్ధారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున అర్హత ఉన్నటువంటి రైతులు గమనించి సంబంధిత పత్రాలతో వ్యవసాయ శాఖ బృందాన్ని సంప్రదించగలరని ఏడిఏ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జిష్ణు, అమృత, ప్రవల్లిక గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వ్యవస్థను మెరుగుపరచాలి

- భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** రోజురోజుకు మహిళలపై పెరుగుతున్న దాడులను అరికట్టేందుకు ఏర్పాటుచేసిన ఫాస్టర్ కోర్టుల వ్యవస్థను మెరుగుపరచాలని భారత జాతీయ మహిళా సమైక్య ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలం పరిధి మల్లవరంలో జిల్లా నాయకురాలు మందడపు రాణి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి లతా దేవి తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,2012 వ సంవత్సరంలో జరిగిన నిర్భయ ఉదాంతం అనంతరం రాష్ట్ర కోర్టులను ఏర్పాటు చేసిన ఇంకా మహిళలపై దాడులు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదన్నారు. ఉన్నావ్ అత్యాచార ఘటన కారణంగా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల వ్యవస్థ మీద నమ్మకం సన్నగిల్లే అవకాశం ఎక్కువగా కనబడుతుంది అన్నారు. మహిళలపై లైంగిక దాడులకు పాల్పడిన ప్రజాప్రతినిధులపై విచారణ నత్తనడక సాగటం దారుణమైన విషయమన్నారు. కోల్కతాలో జరిగిన యువ డాక్టర్ పై అత్యాచార ఘటన మరో నిర్భయ ఉదాంతాన్ని చవిచూసిందన్నారు. ఆ అత్యాచార ఘటనను బిజెపి రాజకీయాలకు వాడుకుంటుందని ఆమె మండిపడ్డారు. ఘటన జరిగిన ఆరు నెలల కాలంలో నిందితులకు శిక్ష పడేలా ఏర్పాటుచేసిన ఫాస్ట్ ట్రాక్కోర్టులను పాలకులు కావాలనే బలహీనపరుస్తున్నారని, వాటిని మరింత మెరుగుపరిచి మహిళలు, బాలికలపై జరిగే లైంగిక వేధింపులకు తక్షణమే పరిష్కారమయ్యేలా చూపాలని ఆమె ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల నాయకురాళ్ళు సుజాత,ఎం శ్రీకృష్ణ,మచ్చా పద్మ,మందడపు సావిత్రి, మొగలి తులసి,ఎర్ర నాగుల భూలక్ష్మి,మందడపు నాగమణి,కొంగర తులసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు విజయవంతం చెయ్యండి : తాండ్ర వినోద్‌రావు






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలోని, 1టౌన్, 2టౌన్, 3టౌన్, మరియు అర్బన్ మండలాలలో బీజేపీ బూత్ అధ్యక్షులు, మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు పిల్లలమర్రి వెంకటనారాయణ, తాజ్ నోత్ భద్రం, కొణతం లక్ష్మి నారాయణ, కుమిలి శ్రీనివాస్ రావుల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిలుగా బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు గారు పాల్గొన్నారు. వారి తో పాటు రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్ మరియు ఖమ్మం అసెంబ్లీ సభ్యత్వ ప్రముఖ్ మంద సరస్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పిలుపు మేరకు ప్రతి బూత్ స్థాయి లో ప్రతి కార్యకర్త సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. సెప్టెంబర్ 2న ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని మొదట తనతో ప్రారంభిస్తారని జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 4న అదేవిధంగా ప్రతి మండల కేంద్రంలో సెప్టెంబర్ 5న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించాలని వారు పిలుపునిచ్చారు. ఎవరైనా బీజేపీ కుటుంబం లో సభ్యులు గా చేరాలంటే 8800002024 నంబర్ కి మీస్డ్ కాల్ ఇవ్వాలని అన్నారు, అంతేకాకా బూత్ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చెయ్యాలని అన్నారు. రాబోయే కాలంలో ఖమ్మం జిల్లాలో అధికార పార్టీకి ప్రత్యామ్నాయం బీజేపీ యేనని వారు అన్నారు. అలా జరగాలంటే ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఓ పండుగలా జరపాలని, ప్రతి గడపకు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కార్యకర్తలు తీసుకు వెళ్లాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే పునాదులనీ కార్యకర్త లు లేకుంటే ఏ పార్టీకి కూడా మనుగడ లేదన్నారు, ఈరోజు బీజేపీ మూడు పర్యాయాలు అధికారంలో ఉన్నదంటే దానికి కారణం మోడీ చరిశ్మాతో పాటు పార్టీకి బలమైన కార్యకర్తలు, వారు వేసిన పునాదులే నని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు బీజేపీ జిల్లా అధ్యక్షుల వారి సహకారంతో సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ గెలిచి తీరాలంటే ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త కూడా తన సొంతం చేసుకొని ఒక యుద్ధంలా నిర్వహించాలని వారు కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రుద్ర ప్రదీప్, మరియు దనియాకుల వెంకట నారాయణ, ఏపూరి నాగేశ్వరావు, మార్తి వీరభద్రప్రసాద్, దాసరి మధు, కంపసాటి అంజన్న, రుద్రగాని మాధవ్, వాళ్ళాల రమేష్, రామారావు దోకుపర్తి రవీందర్, శాసనాల సాయిరాం, ఈదుల వీరభద్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు మనిషికి మూడో నేత్రం

- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల
- ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్స్ ప్రవేశాల పోస్టర్ ను ఆవిష్కరించిన కొత్వాల




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** చదువు మనిషికి మూడో నేత్రం అని, చదువు లేకుంటే జీవితం అంధకారం అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

**ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్స్ ప్రారంభం**

సందర్భంగా ప్రవేశాల పోస్టర్ ను కొత్వాల ఆవిష్కరించారు. శుక్రవారం తెలంగాణా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే 2024-25 విద్యా సంవత్సరపు ప్రవేశాల పోస్టర్ ను స్థానిక మార్కెట్ ఏరియాలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చదువుపై ఆసక్తి వుంది, వివిధ కారణాలతో చదువు మధ్యలో ఆపేసిన వారికి, గృహిణులు, పలు రకాల వృత్తి, వ్యాపారములలో వున్నవారు, ప్రమోషన్లు పొందగోరు ఉద్యోగులకు ఓపెన్ స్కూల్ విద్యా విధానం సువర్ణ అవకాశం అని కొత్వాల అన్నారు.

**కొత్వాలను సన్మానించిన పాఠశాల యాజమాన్యం**

ఈ సందర్భంగా స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ యాజమాన్యం కొత్వాల ను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ కోఆర్డినేటర్ భాస్కర్ రావు, అసిస్టెంట్ కోఆర్డినేటర్ గంగుల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కోండం వెంకన్న, చింతా నాగరాజు, గంగుల వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర్లు, పాలోలు నాగేశ్వరరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారం వేయకుండా ఆదాయం పెంపుపై దృష్టి సారించండి

- నూతన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించండి
- రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపుపై సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** ప్రజల పైన ఎలాంటి పన్నుల భారం పడకుండ ప్రభుత్వ అవసరాలను, ఆలోచనలను పరిగణలోకి తీసుకొని అన్ని శాఖల్లో ప్రత్యామ్నాయంగా ఆదాయం పెంపు పైన అధికారులు దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపు అంశంపై పలు కీలక శాఖలతో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి నెల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదాయం పెంపు పైన జరిగే సమావేశానికి నూతన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని రావాలని సూచించారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెంచేందుకు మీ మీ శాఖల్లో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకొని ఫలితాలు సాధించాలన్నారు. అందరికీ ఇసుక అందుబాటులోకి తెచ్చేందుకు ప్రధాన పట్టణాలకు సమీపంలో సబ్ యార్డులు, అసెంబ్లీ నియోజకవర్గాల్లోని మార్కెట్ యార్డుల్లో ఇసుక నిల్వలు అందుబాటులో ఉంచాలని మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకంలో వేగం పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులు.. ఇప్పటివరకు సమకూరిన ఆదాయం.. ఈ ఆర్థిక సంవత్సరంలో ఎల్ఆర్ఎస్ ద్వారా ఏ మేరకు ఆదాయం అంచనా వేయవచ్చు అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో ల్యాండ్ పూలింగ్ ప్రణాళికలు .. అసైన్డ్ భూములు.. కోర్టు వివాదాలను సమీక్షించారు. ల్యాండ్ పూలింగ్ విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కావద్దని ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఆదాయ వనరుల్లో జీఎస్టీ ఒకటి. ఈ అంశంలో లీకేజీలను అరికట్టి ఆదాయం పెంచేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సిఎస్ రామకృష్ణారావు, ఎం ఏ యు డి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, కమర్షియల్ టాక్స్, రెవెన్యూ కమిషనర్ ఎస్.ఎం ఏ రిజ్వీ, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ , రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్, హౌసింగ్ స్పెషల్ సెక్రటరీ గౌతం, మైనింగ్ శాఖ సెక్రెటరీ సురేంద్రమోహన్, డైరెక్టర్ సుశీల్, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

- నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలి
- జూలై 2023 నుండి పి ఆర్ సి వర్తింపచేయాలి
- సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి
- టిఎస్ యుటిఎఫ్



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగులో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని , జూలై-2023 నుండి తెలంగాణ రెండవ పిఆర్సి ని అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక గురుకుల పాఠశాలలను శుక్రవారం సందర్శించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతన ఫెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినదని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లిస్తామని తెలియజేసిందని కావున మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను వెంటనే అమలు చేయుటకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్ కు బదులుగా యుపిఎస్ తీసుకురావటం మసిపూసి మారేడు కాయ చేయడమేనని సిపిఎస్ అంతమయ్యే వరకు యుటిఎఫ్ పోరాడుతుందని , ఓపిఎస్ కొరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ ఒకటవ తేదీన జిల్లాలో పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నామని, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గోవాలని ఆయన పిలుపునిచ్చారు. గురుకుల పని వేళలను శాస్త్రీయంగా అధ్యయనం చేసి విద్యార్థులకు అనుకూలమైన సమయపట్టిక ఉండేలా ప్రభుత్వం విద్యార్థుల, తల్లిదండ్రుల ,మేధావుల అభిప్రాయాలు తీసుకొని టైం టేబుల్ ను మార్చాలని రాష్ట్ర ఐక్య గురుకులాల కన్వీనర్ దూలం ఎల్లయ్య కోరారు. పాఠశాలలకు ఉచిత కరెంటు సరఫరా చేయుటకు అవసరమైన ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని పెండింగ్లో ఉన్న ఇతర సమస్యలన్నింటినీ వేగంగా పరిష్కరించాలని, విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి, విద్యారంగంలో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో యుటియఫ్ నాయకులు ఇ.వీరయ్య, షేక్.ఇబ్రహీం, కోటేశ్వరరావు, శ్రీదేవి, శాంసన్, మోషే తదితరులు పాల్గొన్నారు.

# కసాయి తండ్రికి యావత్ జీవ కారాగార శిక్ష



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర మండలం రాయపట్నం గ్రామంలో జూలై పదో తారీకు 2023 సంవత్సరంలో కూతురు కొడుకుని హతమార్చిన కేసులో నిందితుడుకు సత్తుపల్లి 5%ష్ట్ర% అడిషనల్ డిస్టిక్ట్ జడ్జి న్యాయమూర్తి ఎం. శ్రీనివాస్ సాక్షులను విచారించి, సాక్షాధారాలను పరిశిలించిన శివరాం గోపాల్ కు జీవితకాల కఠిన కారాగార శిక్ష ను అమలు చేసినట్లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రాయపట్టణం గ్రామానికి చెందిన పార్శపు మార్తమ్మ, శివరాం గోపాల్ ల మద్యపానానికి బానిసై రోజు భార్యను పిల్లగాలను కొడుతూ ఉండేవాడని, గ్రామంలోని పెద్ద పెద్ద మనుషుల సమక్షంలో మందలించిన మార్పు రాకపోవడంతో ఇద్దరు దూరంగా ఉంటున్నారు. అయినప్పటికీ ఈరోజు తాగి వచ్చి పిలగాలు నువ్వు రాకపోతే చంపుతానని బెదిరించేవాడని జూలై పదో తారీకు 2023 రామకృష్ణ 8,కుమార్తె ఆరాధ్య 6 సంవ రాయపట్నం ప్రభుత్వ పాఠశాలలో రామకృష్ణ మూడవ తరగతి ఆరాధ్య ఒకటవ తరగతి చదువుతున్నారని స్కూల్ వద్ద నుంచి పాపను తీసుకొచ్చాడని బాబు కాలుకు గాయం అవడంతో ఇంట్లోనే ఉన్నాడని ఇరువురిని భర్త ఉండే ఇంటికి తీసుకువెళ్లి అత్తమాచనేని అట్టి కేసును అవినాష్ కుమార్ ఐపీఎస్ %జ=110బ/రా ,302, 498-ూ%గా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టు నందు చార్జి సీటు ఫైల్ చేయగా ఇట్టి కేసులో ప్రస్తుత %జ× ణ%. మధు పర్యవేక్షణలో ప్రస్తుత %ూ× చీ%. సంధ్య ఆధ్వర్యంలో నేరసుడికి శిక్ష పడినట్లు తెలిపారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమన్వయంతో చెపట్టాలి: కలెక్టర్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** వినాయక చవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి పండుగ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ హిత మట్టి గణేషులు ప్రతిష్ఠించేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. పిఓపి విగ్రహాలతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని, ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, పెద్ద విగ్రహాల మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకొనేలా కమిటీ ప్రతినిధులకు అవసరమైన సూచనలు అందించాలని, నిమజ్జనం సంబంధించి నిర్దేశించిన ప్రదేశాలలో పూర్తిస్థాయి బారికేడ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టం త్రాగునీరు, లైటింగ్, మొబైల్ టాయిలెట్ నిర్వహించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేయాలని గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, వారి వివరాలు ముందుగానే జిల్లా యంత్రానికి అందించాలని మత్స్య శాఖ అధికారిని, నిమజ్జన పాయింట్ల వద్ద 108 వాహనాలు, ఏర్పాటు చేయాలని, ప్రతి పాయింట్ వద్ద, అలాగే మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అధికారులు ఉత్సవ కమిటీ మెంబర్లతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని పండుగ, నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల మరమ్మతులు చేయించాలని, విద్యుత్ వైర్లు వ్రేలాడకుండా చూడాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండపాలలో గణేష్ ప్రతిమ ను ప్రతిష్టించే సమయంలో పోలీసు శాఖ సహాయ పడుతుందని తెలిపారు. నిమజ్జనం వద్ద సీసీ కెమెరాలతో అన్ని శాఖల సమన్వయంతో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.
నిమజ్జనం రోజున, రూట్ ప్లాన్ తయారుచేయాలని, షెడ్యూల్ ప్రకారం నిమజ్జనం త్వరితగతిన పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, స్తంభాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి యూనిట్ల పంపిణీకి ఏర్పాట్లు చెయ్యండి: కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఇందిర మహిళా శక్తి పథకం క్రింద చేపట్టిన వివిధ యూనిట్లను లబ్దిదారులకు అందజేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఇందిర మహిళా శక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ మండల వారిగా మహిళా శక్తి పథకం కార్యాచరణ చేయాలన్నారు. స్థానికంగా ఉన్న డిమాండ్ ను బట్టి యూనిట్ల ఎంపిక చేయాలన్నారు. బ్యాంకు లింకేజ్ రుణాలతో పచ్చళ్ళ తయారీ, కిరాణా, మొబైల్ టిఫిన్, టైలరింగ్, మెకానిక్, టీ స్టాల్, మెడికల్ షాపు, ఫర్టిలైజర్ షాప్, మీ సేవా, పాడి పశువుల, పౌల్ట్రీ, బోటిక్, లాండ్రీ, బ్యూటీపార్లర్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. యూనిట్లను నడుపుతూ, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒకే గ్రామం, ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఒకటి కంటే ఎక్కువ ఏర్పాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూనిట్ క్యాచ్ మెంట్ ఏరియా లాభదాయకంగా వుండేలా చూడాలని, మండలాల వారిగా గుర్తించి, ఎంపికయిన యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, వారం వారం వారిగా గ్రౌండింగ్ యూనిట్ల లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ నుండి, యూనిట్లు ఆయా వ్యాపారంలో నిలద్రొక్కుకోవడానికి కొంతకాలం పాటు అధికారులు పర్యవేక్షణ చేస్తూ, సహాయ సహకారాలు అందించాలన్నారు. సృజనాత్మక యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని, ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని ఆయన అన్నారు. యూనిట్ తో అభివృద్ధి చెందిన వారి సక్సెస్ స్టోరీస్ ఇతరులకు తెలిసేలా ప్రచారం చేయాలని, దీనితో ఇతరులు ప్రేరణ పొందుతారని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ మహిళాశక్తి పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి లో భాగంగా స్వయం సహాయక మహిళా సభ్యులను ప్రోత్సహిస్తూ, ప్రతి మహిళా సభ్యురాలు నెలకు కనీసం రూ. 15,000 వేల వరకు గ్రామంలోనే సంపాదించే విధంగా అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలోని సంఘాలు, గ్రామ సంఘాలను ఏ, బి గ్రేడుల్లో ఉంచాలని, ఇందుకు ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డిపిఎం లు, ఏపీఎం లు, తదితరులు పాల్గొన్నారు.